విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 1, మే 2025 8 పేజీలు

అందాల పోటీలు-సంస్కృతికి విరుద్ధం

- మహిళలు స్వ శక్తితో ఎదగాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

విశాలాంధ్ర-గూడూరు: అందాల పోటీలు సంస్కృతికి విరుద్ధమని, మహిళలు స్వశక్తితో పైకి ఎదగాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని బొద్దు చౌక ప్రాంతంలో ఉన్న లలిత ఎక్స్‌క్లూజివ్ అవుట్ లెట్ - కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ను సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా గూడూరు పోటు పాలెం జాతీయ రహదారి వద్ద ఏ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కావేరి ప్రొడక్ట్స్ షాప్ ప్రతినిధులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు శాలువా, పుష్ప గుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో మహిళలకు అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందాల పోటీల పేరుతో మహిళలను వీధిల్లోకి తీసుకు రావడం ఎంతవరకు సబబు అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. ఎంతో పేరు, ప్రఖ్యాతులు కల్గిన లలిత బ్రాండ్ ప్రొడక్ట్స్‌ను గూడూరు ప్రజలకు అందిస్తున్న కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రతినిధులు పావని, సునీల్ కుమార్‌ను అభినందించారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కె.రమణయ్య, డాక్టర్ నిర్మల, కావేరి ఫుడ్ ప్రొడక్ట్స్ యజమానులు పావని, సునీల్ కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, చిన్నం పెంచలయ్య, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏ.ఐ.టి.యు.సి. నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, శ్రీను, సంధాని, డానియేల్, వెంకటయ్య, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో మాంగల్య పూజ పేరిట భక్తులకు కుచ్చుటోపి

తమిళనాడుకు చెందిన అంతరాష్ట్ర మోసగాడు అరెస్ట్

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో మాంగల్య పూజ పేరిట భక్తులను మోసం చేసిన తమిళనాడు రాష్ట్రం మదురై కు చెందిన మురుగన్ నాగరాజు అలియాస్ శంకరరావు, తిరుమల వన్ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇటీవల కాలంలో తిరుమలలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముగ్గురు అమాయక మహిళా భక్తులను మోసగించి సుమారు రూ.13 లక్షల విలువైన బంగారు ఆభరణాలను అపహరించిన ఘటనలు జరిగాయి. ఈ ఘటనపై తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయి. తిరుమల డీఎస్పీ విజయ శేఖర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేసుల వివరాలు 1.తేదీ: మార్చి 29, 2025 తమిళనాడుకు చెందిన తిరునామలై ప్రాంతానికి చెందిన

2లో

నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ కి సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,230 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ కి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే 1వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డివిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. మే 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ లబ్ధిదారుల ఇంటివద్దనే ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరకపోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా చిరునవ్వుతో పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు వారి యొక్క చరవాణికి సందేశం పంపబడుతుంది. వీరికి 2వ తేదీ మధ్యాహ్నం 02.00 గంటల నుండి 05.00 గంటల వరకు గ్రామ/వార్డు సచివాలయంలో సంబంధిత పిఎస్/డబ్ల్యుఈవి, డబ్ల్యుడబ్ల్యుడిఎస్/డబ్ల్యుఏఎస్ వీరికి పింఛను మొత్తాన్ని తప్పనిసరిగా పంపిణి చేయవలెనని, జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,230 మంది ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని, గురువారం అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మే నెల 1వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం

2లో

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం
సిఎం, డిప్యూటీ సిఎం చొరవ చూపాలి

- రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే.... కేంద్రాన్ని బిక్షం అడగాల్సిన అవసరం లేదు
- కాశ్మీర్ లోని పహాల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం
- శవాలతో బీజేపీ రాజకీయం చేయడం తగదు.
- అక్రమ మైనింగ్‌లో టీడీపీ, వైసిపి ప్రభుత్వాలు వైఖరి ఒకటే..
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వెల్లడి

వార్త మెయిన్‌లో..

నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో నాలుగవ తేదీన జరగనున్న నీట్ 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నీట్ 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలు, జేసి జి.విద్యాధరి లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న నీట్ పరీక్షలు జిల్లా కేంద్రంలోని పివికెఎన్ డిగ్రీ కళాశాల, సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ ల సహాయంతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షా సెంటర్లకు నిర్దేశించిన ప్రాంతం అవతల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండడానికి షామియానా, నీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన

2లో

తిరుపతి జిల్లా ఇస్కఫ్ సమావేశము

విశాలాంధ్ర-తిరుపతి: గాంధీ రోడ్డు నందుగల విశాలాంధ్ర బుక్ హౌస్ నందు తిరుపతి జిల్లా ఇస్కఫ్ సమావేశము డి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగశీధర్ హాజరై 500 మెంబర్షిప్ చేర్పించాలని మైత్రి బుక్కును అందురు చదవాలని పర్యావరణపరిరక్షణ శాంతి సామరస్యం సామాజిక జీవనఅభివృద్ధికికృషి చేస్తూ అలజడులు ఆందోళనలు యుద్ధాలు లేకుండా ప్రశాంతంగా ప్రజలు అందురు ఉండడానికి చైతన్యం కల్పించాలని ఉగ్రవాదులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది జిల్లా అధ్యక్షులుగా డి.రామచంద్రయ్య ఉపాధ్యక్షులుగా గిరిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కర్లపూడి గోవిందస్వామి సహాయ కార్యదర్శులుగా చిన్నంకాళయ్య బుసగాని లక్ష్మయ్య కోశాధికారిగా అల్లాబక్షు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నలుగురిని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా మెంబర్లు అందరూ ఆమోదించడం జరిగినది.

నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

డిఆర్ఓ జి నరసింహులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో మే 4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు సంబందిత అధికారులకు సూచించారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నీట్ యూజీ-2025 పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ హేమంత్ పాండ్య, జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో గూడూరు నందు 1 పరీక్ష కేంద్రం, తిరుపతి జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 4489 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్

2లో

భక్తులకు కుచ్చు టోపీ

(మొదటి పేజీ తరువాయి) ఉచిమహాలీ అనే మహిళ తిరుమల అఖిలాండమ్ వద్దకు వచ్చినమహిళ, గుర్తుతెలియని వ్యక్తి తాను టీటీడీ ఉద్యోగిగా పనిచేస్తున్నానని పరిచయం చేసుకొని, మాంగల్య పూజ చేస్తే భర్తకు, కుటుంబానికి మేలు జరుగుతుందంటూ నమ్మబలికాడు. అనంతరం బేడి ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని మినీ షాపింగ్ కాంప్లెక్స్‌కి తీసుకెళ్లి, ఆమెకు రెండు డజన్ల మట్టి గాజులు ఇచ్చి, ఆమె వద్ద ఉన్న 40 గ్రాముల బంగారు మాంగల్య సూత్రం, లక్ష్మీ డాలర్ చైన్, రెండు సెల్ ఫోన్లు తీసుకున్నాడు. తర్వాత ఆమెను పుష్కరిణికి వెళ్లి స్నానం చేసి గుడి ముందు మాంగల్య పూజకు రమ్మని చెప్పి అక్కడి నుండి పరారయ్యాడు. 2.తేదీ: 14-03-2025 కోయంబత్తూరు ప్రాంతానికి చెందిన శరణ్య అనే మహిళా భక్తిని కూడా ఇదే తరహాలో మోసం చేశాడు. తాను టిటిడి విజిలెన్స్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నానని చెప్పి, మాంగల్య పూజ చేస్తే టిటిడి ఉద్యోగాలు వస్తాయని నమ్మబలికాడు. ఆమె వద్ద నుండి 80 గ్రాముల బంగారు నగలను తీసుకొని, శ్రీవారి పుష్కరిణికి వెళ్లి స్నానం చేసి రావాలని చెప్పి తప్పించుకున్నాడు. 3.తేదీ: 18-03-2025 తిరువళ్ళూరు జిల్లాకు చెందిన లక్ష్మి అనే మహిళను కూడా అదే తరహాలో మోసం చేసి, ఆమె మెడలో ఉన్న 12 గ్రాముల బంగారు గొలుసును తీసుకొని, పుష్కరిణికి వెళ్లి స్నానం చేయమని చెప్పి మాయం అయ్యాడు. ఈ మూడు సంఘటనలపై తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లోపలు సెక్షన్ ప్రకారం కేసు నమోదచేసి నిందితుడు మురుగన్. వరుస కేసులను దర్యాప్తు నిమిత్తం తిరుమల వన్ టౌన్ ఎస్ఐలు రమేష్ బాబు, చలపతి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక దళాన్ని నియమించడం అయినది. ఆయన పై కేసులలో అనుమానితుల కోసం చెన్నై, మదురై, పాండిచ్చేరి నగరాలలో క్రైమ్ స్టేషన్లను సందర్శించి, పాత రికార్డులను పరిశీలించి, ముద్దాయిల వివరాలు కోసం విచారణ జరపడం అయినది. విచారణలో భాగముగా ముద్దాయి నాగరాజు గురించి వివరాలు బయటకి వచ్చాయి. ఆయన పూర్తి జీవిత చరిత్ర, నేర చరిత్రను కూపి లాగారు. అతని కదలికలపై నిఘా ఉంచారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అతని కదలికలను గమనిస్తూ వచ్చారు. ఈరోజు ముద్దాయి నాగరాజును పై తెలిపిన కేసులపై అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 132 గ్రాముల బంగారు ఆభరణాలు వాటి విలువ సుమారు 13 లక్షలును స్వాధీన పరుచుకున్నారు. గత నేరచరిత్ర ముద్దాయి నాగరాజు అలవాటు పడిన నేరస్తుడు ఇతడు 35 సం.గా ఇలాంటి నేరాలకు పాల్పడుతూ, జైలుకి వెళ్లివస్తున్నట్లు పోలీస్ విచారణలో తెలిసింది, ఇతడు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ మోసం/ దొంగతనం చేయగా వచ్చిన డబ్బుతో విలాసవంతమైన లాడ్జిలలో నివాసం ఉంటూ జల్సాగా జీవితం గడుపుతుంటాడు,ఇతడిపై ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో సుమారు 20కి పైగా కేసులు ఉన్నట్లు విచారణలో తెలిసింది. ఇతనిపై నాన్ బైలబుల్ వారంట్లు (ఎన్‌బిడబ్ల్యు) కూడా పెండింగ్లో ఉన్నాయి, ముద్దాయి నాగరాజును తిరుమలలో అరెస్ట్ చేసి తిరుపతి 2వ అదనపు న్యాయమూర్తి కోర్టుకు హాజరు పరచినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుల చేదనలో కృషిచేసిన తిరుమల పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించడం జరిగింది.

పెన్షన్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గంటల లోగా చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 7.00 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. వితంతు పించన్లకు (స్పౌసెస్) సంబంధించిన జాబితాలో అర్హులవి ఎవరిదైనా తమ పేరు రానిచో సంబందిత మండల/మునిసిపల్ కార్యాలయాల్లో తగిన ధ్రువపత్రాలు సమర్పించవలెను. వీటిని ధ్రువీకరించి ఎంపిడిఓ/మునిసిపల్ కమిషనర్ లేఖ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపిన యెడల సెర్ప్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని అశోక్ నగర్ లోని వెంకటేశ్వర అపార్ట్మెంట్స్ వెనుక వైపు ఉన్న కాలువలో గుర్తుతెలియని మృతదేహం మృతుడు చారల టీ షర్టు, బ్లూ లుంగి ధరించి ఉన్నారు.

ఏపి రాజధాని అమరావతి రేపు పిఎం చేతుల మీదుగా పునః ప్రారంభం

- రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రుల రాజధాని అయిన ప్రజా రాజధాని అయిన మన అందరి రాజధాని అమరావతి అని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు అమరావతి రాజధాని పనులు పునర్నిర్మాణంపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అయిన ప్రజా రాజధాని అయిన మన అందరి రాజధాని అమరావతి పనుల పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో ఈ నెల 2న ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అమరావతి రాజధాని అన్ని విధాల ఉపయోగకరమని తెలిపారు. 2014 నుండి 19 వరకు నారా చంద్రబాబునాయుడుపై ఉన్న నమ్మకముతో 29 వేల అన్ని వర్గాలకు చెందిన రైతు కుటుంబాలు 33 వేల ఎకరాలను భూ సమీకరణ విధానం ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో తిలోదకాలు ఇచ్చిందని చెప్పారు. రాజధాని రైతులు శాంతియుతంగా 1500 రోజులు పైచిలుకు వివిధ మార్గాలలో నిరసన తెలిపి అదే విధంగా అమరావతి నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తే వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టారో అందరికి తెలుసని చెప్పారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని నిర్మాణాన్ని అక్కడ భవనాలను నాణ్యతని ఐఐటి నిపుణుల ద్వారా పరిశీలించి ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఒప్పించి మెప్పించి 15 వేల కోట్లు ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 49 వేల కోట్ల అభివృద్ధి పనులను అనుమతులు సాధించడం జరిగిందన్నారు. ఈ పత్రిక సమావేశంలో పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్య నిర్వాహకకార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర చౌదరి, నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, ఎస్సీ సెల్ నాయకులు దారా పండు, పార్టీ బీసీ నాయకులు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి కట్టా దంపతులు రాజీనామా

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మేనకూరుకు సంబంధించిన వైసీపీకి రాజీనామా చేసిన కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డిలు బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.తమ రాజీనామా పత్రాలను వైసీపీ కేంద్ర కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపినట్లు తెలియజేశారు. అలాగే వైసీపీ నాయకులు కట్టా కోటారెడ్డి, మేనకూరు సర్పంచ్ సిహెచ్ సురేష్, నాయుడుపేట మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య, అతివరం ఎంపీటీసీ సభ్యులు శేఖర్ లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. సందర్భంగా మేనకూరులోని తమ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తమ సొంత ఊరు మేనకూరు గ్రామాభివృద్ధిని ఆకాంక్షిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు కట్టి,ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు అనేక అవమానాలకు గురి చేయడంతో మనస్థాపానికి గురైన తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులందరితో చర్చించి, రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటావని తెలిపారు.వైసీపీలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.తమ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మేనకూరు గ్రామాన్ని టెంపుల్ విలేజ్ గా తీర్చిదిద్దామని తెలిపారు.మేనకూరులో పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే శివాలయం ముందున్న కోనేరును అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సహకారంతో తిమ్మాజీ కంద్రిక కాజ్ వే నిర్మించడం జరిగిందన్నారు. 2005 లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషితో మేనకూరులో సెజ్ ఏర్పాటుకు తమ వంతు పాత్ర పోషించి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశామని తెలియజేశారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన మేనకూరు సెజ్ లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగాయని అన్నారు. 20 ఏళ్ల క్రితం మేనకూరు లో ఉన్న విభేదాలను పక్కనపెట్టి సెజలో పరిశ్రమల ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా సహకరిస్తున్నట్లు తెలిపారు. మేనకూరు ఈ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీలో చేరాలని కోరారు.

నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా హాల్ లో సిసి కె మెరాలు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. మొబైలు ఫోన్ లను భద్రపరచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరఫున, పోలీస్ తరఫున ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఎస్ పి మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలను ఆర్మ్ పోలీస్ లతో కూడిన ఎస్కార్ట్ తో పరీక్షా కేంద్రాలకు తరలించాలని, దీన్ని పూర్తి స్థాయిలో వీడియో గ్రఫీ, ఫోటోగ్రఫీ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశానికి డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిఈఓ వరలక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి) విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరగు అభ్యర్దులు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేవని తెలిపారు. తిరుపతి నగర పరిధిలో తొమ్మిది పరీక్ష కేంద్రాల వివరాలు : 1. శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్, బాలాజీ కాలనీ, తిరుపతి. 2. పీఎం కేంద్రీయ విద్యాలయ నెంబర్ 1, తిరుపతి, హరే కృష్ణ రోడ్, యం సి ఆర్ కాలనీ, తిరుపతి. 3. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎగ్జామినేషన్ హాల్, పద్మావతి నగర్, తిరుపతి. 4. ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజ్ (ఆటానమస్) నియర్ లక్ష్మీపురం సర్కిల్ తిరుచానూర్ రోడ్, తిరుపతి. 5. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ (టీటీడీ) వింగ్ -ఏ, ఎస్ వి యూనివర్సిటీ నియర్ శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి. 6. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ అండ్ పీజీ కాలేజ్ (టిటిడి) వింగ్ - బి,ఎస్వి యూనివర్సిటీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి. 7. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ తిరుపతి. 8. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ (టిటిడి) నియర్ సంస్కృత విద్యాపీఠం, ఎల్ఐసి రోడ్, బాలాజీ కాలనీ తిరుపతి. 9. ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ (టిటిడి) వింగ్ ఏ,ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ (టీటీడీ) వింగ్ - ఏ, బాలాజీ కాలనీ తిరుపతి. 10. డిఆర్డబ్ల్యు జూనియర్ కాలేజ్, గూడూర్, జడ్పీ హైస్కూల్ రోడ్, గూడూరులో పరీక్ష కేంద్రాలుగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో వైద్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, చీఫ్ సూపరింటెండెంట్స్, విద్యా శాఖాదికారులు, నీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
వేపమాకుల గణేష్‌కుమార్ (రుణగ్రహీత), వి. ప్రియాంక (సహ-రుణగ్రహీత) MLP000000222488	11-మార్చి-25 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 09-మార్చి-25 నాటికి **రూ. 1674432/-**	అన్నమయ్య జిల్లా, పీలేరు ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, సోదం మండలం, సోదం గ్రామ పంచాయతీ, సోదం గ్రామం, వార్డ్ నెం. 6, శిబ్బులహరిజనవాద ప్రాంతం, డి.నెం. 6-26 దగ్గర, సర్వే నెం. 70/1ఎ1, ఆంధ్రప్రదేశ్, 517123. ఆ ఖాళీ స్థలంలో, తూర్పు నుండి పడమర వరకు 60 అడుగులు లేదా 18.300 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 26 అడుగులు లేదా 7.930, 173.33 చదరపు గజాలు లేదా 43.33 అంకణాల స్థలం యావత్తు. హద్దులు: ఉత్తరం- పీ రమణారెడ్డి ఇల్లు, దక్షిణం- కృష్ణయ్య ఇల్లు, తూర్పు- రాజేంద్ర ఇల్లు, పడమర- రోడ్డు.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 1.05.2025
ప్రదేశము: చిత్తూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

పౌర హక్కులపై అవగాహన పెంచుకోండి

- డీయస్పీ నరసింహమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహ మూర్తి సూచించారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు సమీపంలోని ఈశ్వరయ్య గిరిజన కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీయస్పీ నరసింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు నూతన చట్టాలపై అవగాహన పెంచుకో వాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడ కూడదన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని డీయస్పీ నరసింహ మూర్తి సూచించారు. హక్కులు, చట్టాలు గురించి ప్రజలకు ఆయన వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీని యర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, సీఐ రవినాయక్, ఎంపీడీవో రఫిక్ ఖాన్, డిప్యూటీ తహసీల్దారు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

2న శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో పుష్పయాగానికి అంకురార్పణ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో మే 3వ తేదీన పుష్పయాగం సందర్భంగా మే 2న సాయంత్రం అంకురార్పణ జరుగనుంది.మే 3న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) రూ.1,000 చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్ప యాగంలో పాల్గొనవచ్చు. శ్రీ కోదండరామాలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్య కైంకర్యాల్లోగానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికా రుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏదైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో బుధవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఇందూ జ్ఞాన వేదిక వి.కోట, బంగారుపాళ్యం సభ్యుల ఆధ్వర్యంలో జయదేవపురం, సామిరెడ్డి పల్లి, తోటపల్లి, చిన్న బైనపల్లి, పెద్దబైనపల్లి, కోనపరెడ్డిపల్లి, దాసర్లపల్లి, రుద్ర రాఘవయ్య పల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించి భగవద్గీత గొప్పదనాన్ని తెలియజేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వాటిని ఆచరించి జీవితంలో జ్ఞానమార్గంను పొందవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-వి.కోట, బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షులు సభ్యులు కె.అశోక్ బాబు, బాలాజీ, నరసరావు పేట సుధీర్, చరణ్, వాణిశ్రీ, ఝాన్సీ, విజయ్, హరి, హేమతేజశ్వి, గౌతమ్, ఉదయ్, సుస్మిత, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- డ్వామా పి.డి శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర-గూడూరు: విధులలో నిర్లక్ష్యం వహించిన, అవినీతికి పాల్పడిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గూడూరు క్లస్టర్ పరిధిలోని 7 మండలాలకు చెందిన ఉపాధి హామీ పథకం సిబ్బందితో పిడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల వారీగా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫీల్డ్ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు చేపడతాం అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించి, గ్రామాల అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏ.పి.డి వరప్రసాద్, గూడూరు ఏపీఓ పెంచలయ్య, ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవేడులో ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో బుధవారం జరిగిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల రెండు కేంద్రాల్లో పాలిసెట్ పరీక్షలు జరిగాయి. మొత్తం 300 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 240 మంది హాజరైనట్టు స్థానిక పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్ష కోఆర్డినేటర్ ఉషాదేవి పేర్కొన్నారు. కాగా ఈ పాలిసెట్ పరీక్షల పరిశీలకులుగా కృష్ణమూర్తి, సిట్టింగ్ స్క్వాడ్ లక్ష్మీపతి వ్యవహరించగా, పరీక్షల ప్రధాన అధికారులుగా ప్రసూన, రిజ్వాన వ్యవహరించారు. వ్యవహరించారు. విద్యార్థుల్లో బాలురు 214 మంది గాను 174 మంది, బాలికలు 86 మంది గాను 66 మంది హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన పరీక్ష ఒక గంట వరకు కొనసాగింది.కాగా ఇంతకు మునుపు తిరుపతి, చిత్తూరు, పుత్తూరులో నిర్వహించగా ఈసారి విద్యార్థుల సౌకర్యార్థం మొట్టమొదటిసారిగా పాలిసెట్ ప్రవేశ పరీక్షలు సత్యవేడు కేంద్రంగా ప్రారంభించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మైనారిటీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల నుండి సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల అభ్యున్నతి కొరకు వారికి ఆర్థికంగా చేయూత నందించి స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక పురోగాభివృద్ధి, జీవనోపాధి కల్పన దిశగా బ్యాంకుల అనుసంధానంతో సబ్సిడీ రుణాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. రుణాలు పొందేందుకు 21 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల మధ్య వయసు గలవారు అర్హులని, వీరు కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నకలు కాపీలతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

క్రిస్ సిటీ పనుల పరిశీలన

విశాలాంధ్ర-చిల్లకూరు: గౌరవనీయులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్రిస్ సిటీ, చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులను బుధవారం తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. చిల్లకూరు తాహశీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు వేయాలంటూ ఎంపీడీవోకు వినతి

విశాలాంధ్ర-తడ: తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని బోడి లింగాల పాడు బీసీ కాలనీ తడ కండ్రిగ కోనేటి మిట్ట వద్దగల బీసీ కాలనీలలో సిమెంటు రోడ్డు వేయాలని తడ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ భాస్కర్ యాదవ్ ఎంపీడీవో విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తడకండ్రిలోని బోడీ లింగాలపాడు, మరియు తడ కండ్రిగ కోనేటి మిట్ట వద్ద గల రోడ్లు గుంటల మయంగా అధ్వానంగా ఉందని గ్రామ ప్రజల సౌకర్యార్థం సిమెంట్ రోడ్లు నిర్మించాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈయనతో పాటు ఉద్దండి నిత్యానందం పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేద్దాం: సిపిఐ పిలుపు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలం కేంద్రంలోని ఈ.బీ.సీ కాలనీలో బుధవారం కార్మికుల దినోత్సవం సందర్భంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఈబీసీ కాలనీలో గిరిజనులతో పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల సాధన కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్నదినమే మేడే పండుగ లాంటిదన్నారు. మేడే పండుగను సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. మే ఒకటవ తేదీన గ్రామలలో ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

రైలు క్రింద పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలో ఉన్న రైలు క్రిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు కట్టువపల్లి గ్రామానికి చెందిన అందలమాల సుబ్బయ్య, శాంతి కుమారుడైన అందలమాల గిరిధర్ (17) ఇటీవలే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందాడు. బుధవారం ఉదయం కటవపల్లి గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో కూడా ఉదయం ఏడు గంటల వరకు ఉన్న యువకుడు బుధవారం ఉదయం 9:30 పైన రైలు పట్టాలపై బలవన్మరణానికి మరణానికి పాల్పడి వికట జీవితం కనిపించాడు. ఈ సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట జీఆర్పి పోలీసులు మృతదేహం కట్టువపల్లి గ్రామస్తునిగా గుర్తించి, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటలకు తరలించారు. విద్యార్థి చనిపోవడానికి కారణాలు తెలియ లేదు. ఆ గ్రామంలో మంచి యువకునిగా పేరు తెచ్చుకున్న గిరిధర్ మృతి చెందాడు అనే విషయం తెలియగానే గ్రామమంతా విషాద ఛాయలతో నిండిపోయింది.

అభ్యుదయ కవితా పతాక శ్రీశ్రీ

విశాలాంధ్ర-తిరుపతి: సమాజంలోని అసమానతలపై తన రచనలతో అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ, శ్రామిక జీవన సౌందర్యాన్ని ఎలుగెత్తి చాటిన కవి శ్రీరంగం శ్రీనివాసరావు అని కొనియాడారు.బుధవారం తిరుపతి నగరంలోని వేమన విజ్ఞాన కేంద్రం మరియు అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిబాలోత్సవం అధ్యక్షులు నడ్డి నారాయణ అధ్యక్షతన శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన రచనలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం ప్రధానకార్యదర్శి మల్లారపు నాగార్జున, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, తిరుపతి జిల్లా రచయితల సంఘం కార్యదర్శులు మన్నవ గంగాధర ప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, పేరూరు బాలసుబ్రమణ్యం, టెంకాయల దామోదరం, ప్రసాద్, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ ఓ.వెంకటరమణ, బిర్లా నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి మండలం తహసీల్దారుగా వి.విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేస్తున్న పి.శ్రీనివాసులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. చిట్టమూరు మండలంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న వి.విజయలక్ష్మి బదిలీపై బాలాయపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అండ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కు జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకి మద్దతుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.రాధాక్రిష్ణ, జల్లా విశ్వనాథ్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు వీరిని రెగ్యులర్ చేయాలని, హెచ్ ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, నుండి మినహాయింపు ఇవ్వాలని, 23 శాతం వేతన సవరణ జరగాలని, జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరుతూ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్దతుగా ఉంటామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని వారు తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు నగదు చేయూత

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని తొణుకుమాల గ్రామానికి చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి ఇటీవల రహదారి ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. నెల్లూరు లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలిసిన రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు తమ ట్రస్టు ప్రతినిధి బాబు ద్వారా 20వేల రూపాయల నగదును నెల్లూరు ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందచేసారు. పేదవారికి సాయం చేసేందుకు ట్రస్టు ఎల్లవేళలా ముందుంటుందని ప్రతినిధి బాబు తెలిపారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, రామచంద్రాపురం కాలనీలో నూతన గృహప్రవేశ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. చెంచమరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీకి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు రమణ బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ లోని రామచంద్రాపురం కాలనీలో ఇంటిని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా రమణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను, ఆయన కుమారుడు నరేష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సర్పంచ్ లు సుధారాణి, నాగిరెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సలీం బాషా, కరీముల్లా, మహబూబ్ బాషా, అల్లాబక్షు, కోటా వెంకటరమణ, రవి కుమార్, కమలాకర్ రెడ్డి, ముజీబ్ బాషా, ఇజాజ్ బాషా, ఓబులేషు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కులు సాధించుకోవాలి

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: గిరిజనుల హక్కుల సాధన కొరకై సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ శ్రీదేవి గిరిజనుల హక్కులపై వివరించారు. మండలంలోని బిఎన్ కండ్రిగ పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం గిరిజన కాలనీలో రెవెన్యూ కార్యాలయం వారు బుధవారం సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కె.ఎం రాజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే ప్రతి నెలా 30వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. సివిల్ రైట్స్ డే పేరుతో, పౌరులందరూ చట్టం ముందు సమానం అన్నారు, వారి హక్కులు మరియు బాధ్యత పొందుకోవాలన్నారు. సమాజంలో వివక్షతను నివారించడానికి మరియు సమాన అవకాశాలను అందించడానికి దోహదపడుతుందన్నారు. గిరిజనులు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పౌరులు చట్టాల గురించి, ముఖ్యంగా పౌర హక్కుల చట్టాల గురించి మరింత తెలుసుకోవాలన్నారు. అనంతరం ఉప సర్పంచ్ కేఎం రాజ సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు, గిరిజన కాలనీలో 11 కే విద్యుత్ తీగలు గృహాల మీదగా వేలాడుతున్నాయి. దీంతో భయాందోళనకు గురవుతున్నారు. సమస్య పరిష్కారం కోసం గతంలో జరిగిన సివిల్స్ రైట్స్ డే జడ్జికి వినతి పూర్వకంగా సమర్పించడం జరిగింది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో భయాందోళన గురవుతున్నామన్నారు. మంచినీటి సరఫరా నీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైనేజ్ వ్యవస్థ లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల పరిష్కారి దిశగా అధికారులు కృషి చేయాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తిమ్మయ్య, ఎస్సై విశ్వనాథ నాయుడు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మింసల నల్లయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ

విశాలాంధ్ర-గంగవరం: నేటి ఆధునిక కవులకు మార్గదర్శకుడు శ్రీశ్రీ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. బుధవారం కళామందిరంలో శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశమార్గాన హడావుడిగా వెళ్లిపోయే కవితా జగన్నాథ రథాన్ని భూమార్గం పట్టించిన దీశాలి శ్రీశ్రీ అన్నారు. శ్రీశ్రీ రచనలతో పాటు, శ్రీశ్రీ మీద వచ్చిన 100 పుస్తకాలతో శ్రీశ్రీకి నివాళులర్పించారు. నేటి కవులు శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకుని తమ రచనలలో సామాజిక సమస్యలను ఎత్తిచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, దామోదర్ నాయుడు, జమున, రోజా, భార్గవి, గురుప్రీతం తదితరులు పాల్గొన్నారు.

మహాకుంభాభిషేక వేడుకల్లో ఎస్సీవీనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం పాపానాయుడుపేట సమీపంలోని మర్రిమంద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి హయగ్రీవ ఆలయ మహా కుంభాభిషేక వేడుకల్లో బుధవారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు భాస్కర్ నాయుడు, సుదర్శన్ నాయుడు, జానకిరామ్, వినయ్, ఢిల్లీ, ప్రతాప్, చందు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్ సేవలు ప్రసంశనీయం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: డిప్యూటీ తహశీల్దార్ కోమల సేవలు ప్రసంశనీయం అని తహశీల్దార్ బాబు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డిప్యూటీ తహశీల్దార్ కోమల పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ తహసీల్దార్ కోమల వెదురుకుప్పంలో 2018 నుంచి సుదీర్ఘ కాలం పనిచేసి విధులు నిర్వహణలో ప్రజల మన్ననలు పొందారన్నారు. కార్యాలయానికి వివిధ సమస్యలతో వచ్చే లబ్ధిదారులకు తక్షణమే స్పందించి చర్యలు తీసుకునే వారని పలువురు ప్రజాప్రతినిధులు ఆమె సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ కోమల మాట్లాడుతూ తాను 1999వ సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్‌గా చిత్తూరు కలెక్టరేట్ లో ఉద్యోగ ప్రస్థానం మొదలయిందని అన్నారు. వెదురుకుప్పంలో సుమారు ఏడు సంవత్సరాలు వెదురుకుప్పం లో ఎటువంటి ఇబ్బంది లేకుండా పనిచేయడం సంతృప్తి గా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె సహచర ఉద్యోగులు,మండలం లోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు తరలివచ్చి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఆమె సేవల పై పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వపు తహశీల్దార్ జయంత్ కుమార్, ఏ ఎస్వో చంద్రకళ, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్ రెడ్డి, ఆర్ఐ లావణ్య,గ్రామ రెవెన్యూ అధికారులు సాంబశివా రెడ్డి,హేమాద్రి రెడ్డి, సాంబయ్య, విజయ భాస్కర్ రెడ్డి,నరసింహా రెడ్డి,ధన శేఖర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా పశువుల తొట్లు పూర్తి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు గ్రామీణ మండలం తడుకు గ్రామపంచాయతీలో నగరి నియోజకవర్గం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశం మేరకే మరియు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య వీరి ఆధ్వర్యంలో తణుకు గ్రామపంచాయతీ పరిధిలో మంజూరు కాబడిన పశువుల తొట్లను తడుకు గ్రామ సర్పంచ్ పాశం వెంకటేష్ అనే బొబ్బిలి యాదవ్ అభివృద్ధి కోసం త్వర త్వరగా పూర్తి చేయడం జరిగిందని గ్రామస్థులు అలాగే గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా అన్ని విధాలుగా ప్రజలకి అందుబాటులో ఉంటే సేవలు అందిస్తూ ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులు ప్రజా ప్రతినిధులు సర్పంచ్ ను అభినందించారు.

క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్సిపి బలోపేతం దిశగా అడుగులు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ యనమల నాగార్జున యాదవ్ లు వెల్లడి జగన్ 2.0లో అధికారంలోకి వచ్చాక కార్యకర్తల కోసం ఎలా పనిచేస్తానో చూపిస్తానని మాజీ సీఎం వైయస్ జగన్ కేడర్ కు భరోసా ఇస్తుండడం వారిలో నమ్మకాన్ని, రెట్టింపు ఉత్సాహాన్ని కలిగిస్తుందని నేదురుమల్లి తెలిపారు. గతంలో మాజీ సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం విషయంలో చూపినంత శ్రద్ధ కార్యకర్తల విషయంలో చూపలేదన్నది, వలంటీర్ల వ్యవస్థ వల్ల ప్రజలకు మేలు జరిగినా కార్యకర్తలకు ప్రాధాన్యత తగ్గిందన్న వాదన కూడా ఉందినీ, జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల కారణంగా ప్రజలు స్థానిక నేతలు, కార్యకర్తల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని, ఇది పార్టీకి కొంత నష్టం చేసిందన్న విశ్లేషణ పలు వర్గాల నుండి వచ్చిందన్నారు పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ క్యాడర్, వాలంటీర్ల వ్యవస్థ ఎలా వ్యవస్థీకృతం చేయాలో అధ్యయనం చేసేందుకు వెంకటగిరి నియోజకవర్గాన్ని వైఎస్ఆర్సిపి అధిష్ఠానం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని నాగార్జున యాదవ్ తెలిపారు. కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయడంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పై మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్న నమ్మకం కారణంగానే వెంకటగిరిని ఎంపిక చేశారని తెలిపారు. ఇటీవల మున్సిపల్ ఛైర్ పర్సన్ పై అవిశ్వాసం వీగిపోయి వైఎస్ఆర్సిపి జయకేతనం ఎగురవేయడం రాష్ట్రంలోని వెంకటగిరి కి గుర్తింపు తెచ్చిందన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-తిరుపతి: మంగళం తుడ క్వార్టర్స్ దగ్గర భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తుండగా ముగ్గురు కార్మికులు ప్రమాదవశాత్తు ఆరంతస్తుల భవనం నుండి పడి చనిపోవడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు బాధితులకి అండగా నిలబడ్డారు. కార్మికులకు సహాయం చేయడానికి ముందుకొచ్చిన ఇతర సంఘాలు అఖిల భారత భవన నిర్మాణ కార్మిక సంఘం సుబ్బు యాదవ్ సిఐటియు జిల్లా కార్యదర్శి మునిరాజా కలిసి రెండు రోజులుగా చర్చలు జరిపి ఒక్కో కార్మికుడికి 6 లక్షల రూపాయలు దహన క్రియలుకు 50 వేల రూపాయలు చొప్పున చనిపోయిన వారికి బిల్డింగ్ ఓనర్ దగ్గర నుండి తీసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి భవన నిర్మాణ కార్మిక సంఘం తిరుపతి నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు హరిబాబు శెట్టిపల్లి రవి రత్నం భాస్కర్ మంజు తదితర కార్మికులు పాల్గొన్నారు. వెల్ఫేర్ బోర్డు సంక్షేమ బోర్డు నిధులుసాధించుకోవడానికి ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కదలి రావాలని పిలుపునిస్తున్నాం

సీపీఐ నేతలపై పెట్టిన రైల్వే అక్రమ కేసును కొట్టేసిన నెల్లూరు రైల్వే కోర్టు

విశాలాంధ్ర-తిరుపతి: కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేయడంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన భారత్ బంద్ లో ప్రజా సంఘ నాయకుల పైన పెట్టిన అక్రమ కేసుల కు భయపడేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి స్పష్టం చేశారు బుధవారం నెల్లూరులోని రైల్వే కోర్టులో కేసు నెంబర్ 370/2021 మీద పెట్టిన కేసు గత 4 సంవత్సరాలు క్రితం తిరుపతి రైల్వే పోలీసులు పెట్టిన కేసు పై వాయిదాలు తో నాలుగు సంవత్సరాలు గడచిన తర్వాత సరైన సాక్షాధారాలు లేనందువల్ల జడ్జి కేసును కొట్టేస్తున్నట్టు ప్రకటించారు ఈ కేసును అడ్వకేట్ చెంచు రెడ్డి నడిపారు. ఈ కేసులో జి శశి కుమార్ ఎన్ శివ కేవై రాజా సూరి ప్రమీల ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించకపోగా ప్రజలపై ప్రజాసంఘాల నాయకులు పై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూడడం ప్రభుత్వాలకే మంచిది కాదని అన్నారు . మే నెల రెండవ తేదీన అమరావతి కోస్తున్న నరేంద్ర మోడీకి సీపీఐ సూటి ప్రశ్న ప్రధానమంత్రి మోడీకి చిత్తశుద్ధి ఉంటే అమరావతి నిర్మాణం తో పాటు ప్రత్యేక హోదా ప్రకటించి తీరాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్ బాబు పాల్గొన్నారు.

పదవి విరమణ చేసిన కార్మికుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలంలో ఇప్పతంగల్ దళిత గ్రామానికి చెందిన డి.సౌరకాయలు గత కొన్ని సంవత్సరాలుగా ఫైనర్ ఫ్యాక్టరీ లో ఆయన పనిచేస్తూ ఈరోజు పదవి విరమణ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ నిరు పేదరికంలో జన్మించి ఫైనర్ ఫ్యాక్టరీలో ఎంత కష్టపడి పని చేస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా కుటుంబంలో సృష్టించుకుంటూ బిడ్డలు చదివిస్తూ ఎంతోమంది స్నేహభావంతో మెలిగి మంచి పేరు తెచ్చుకొని ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ చేపట్టారు నాకు గర్వకారణం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ డాక్టర్ ప్రసాద్ గోవిందస్వామి పి.జీ బాబు మంజునాథ్ వర్మ జగన్నాథం రమేష్ బుజ్జి బాబు ఎలుమలై సురేష్ రామ్మూర్తి రమేష్ విజయ్ వెంకటేష్ రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరి ఆలయంలో పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పలమనేరు: అక్షయ తృతీయ మరియు శ్రీ తిరుపతి గంగమ్మ చాటింపు సందర్భంగా పురస్కరించుకొని శ్రీ చాముండేశ్వరి దేవి అలియాస్ మలాలమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. తిరుపతి నుండి గంగవరం ఫ్లైఓవర్ వద్దకు విచ్చేసిన మాజీ మంత్రికి పలమనేరు గంగవరం బైరెడ్డిపల్లి పెద్దపంజాణి నాయకులు ఘన స్వాగతం పలికారు. మేదర సంఘం అధ్యక్షుడు గంగవరం జడ్పిటిసి సభ్యురాలు పార్వతి చంద్రప్ప ఆధ్వర్యంలో శ్రీ చాముండేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో అమ్మవారిని దర్శించుకుని మాజీ మంత్రి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ మంత్రితో మొగసాల కృష్ణమూర్తి, హేమంత్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెంగారెడ్డి, ప్రహ్లాద, శ్రీరామ్ రెడ్డి, కోదండ రామయ్య, శ్యామ్, నరేష్ మనోజ్, కిశోర్ నాయుడు, గల్లా మురళి, శశిధర్ నాయుడు, బాగా రెడ్డి, ముజ్జు, మనోజ్, రెడ్డి ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో తిరుపతి జిల్లా ఎస్సీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులో పోలీస్ స్టేషన్‌ని తిరుపతి జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు పుత్తూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని వడమాలపేట, నారాయణ వనం, పుత్తూరు స్టేషన్లలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గంజాయి, నాటుసారా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు హైవే రహదారుల్లో నిఘా వ్యవస్థను పెంచుతున్నట్లు తెలిపారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి, బీట్ సిస్టము బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఎస్‌ఎచ్‌ఓల ద్వారా గ్రామ సభలు నిర్వహిస్తూ, పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను త్వరతగతిన పరిష్కరించి, బాధితులకు సరైన న్యాయం చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేసినట్లు వివరించారు. స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామన్న ధైర్యాన్ని నింపాలని సూచించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఎస్పీ జి.రవికుమార్, సీఐ కెబీ సురేంద్రనాయుడు. ఎస్ఐ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కలసిన వైఎస్ఆర్సీపీ నాయకులు

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని రొంపిచెర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. బుధవారం ఆయన మదనపల్లి నుంచి తిరుపతికి వెలుతుండగా మార్గం మధ్యలో రొంపిచెర్లకు సమీపంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ నాయకులను, కార్యకర్తలను పేరుపేరునా పలకరిం చారు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అందుబాటులో ఉండి, ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సలీం బాషా, కోటా వెంకటరమణ, మహబూబ్ బాషా, అల్లాబక్షు, కరీముల్లా, కమలాకర్ రెడ్డి, నాగిరెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, హరినాథ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మంజూర్, గురు, ఇజాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపల్ సర్వసభ సమావేశంలో బుధవారం చైర్మన్ హరి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణ జనాభా 60 వేలు దాటుతుండగా, పలు విద్యా సంస్థలకు వచ్చే విద్యార్థులు మరో 20 వేల మంది వరకు ఉంటారని దీంతో పట్టణంలో పారిశుధ్యం కుంటుపడుతోందని తెలిపారు. దీనిని అధికమించడానికి సిబ్బందిని పెంచాలని సూచించారు. అలాగే అజెండా రూపొందించేటప్పుడు కౌన్సిలర్ల అభిప్రాయాలను సైతం తీసుకోవాలని సూచించారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ జీవరత్నంనాయుడు నాయుడు మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి సహకరించిన పాలకవర్గానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన 13 ఎలక్ట్రికల్ వాహనాల్లో 6 మాత్రమే పనిచేస్తున్నాయని, మరమ్మత్తులకు గురైన వాటిని సైతం వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ మంజునాథగౌడ్, వైస్ చైర్మన్ జయప్రకాష్, కౌన్సిలర్లు, కోఆప్షన్మెంబర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పహల్గామ్‌లో జరిగిన దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర-గూడూరు: కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయన్నారు. ఈ దాడిలో సుమారు 27 మంది మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం అన్నారు. ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాద తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం విచారకరం అన్నారు.. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకో వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచు రామయ్య, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్యారుసాబ్ మంత్రం.. పిల్లలకు వరం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లో ప్యారుసాబ్ మంత్రం వేస్తే చిన్న పిల్లలకు సంబంధించిన ఎటువంటి రుగ్మతలు కూడా ఇట్టే పరార్ అయిపోతాయి. ఈయన గత 40 సంవత్సరాలు నుంచి బైరెడ్డి పల్లి మండల కేంద్రంలో చిన్న పిల్లలు రాత్రిపూటల్లో ఉలిక్కిపడి లేస్తే, జ్వరం వస్తే ఈయన మంత్రం వేస్తాడు. మంత్రం దెబ్బతో ఆ ఉలిక్కిపాటు కాస్త దూరమవుతుంది. ఇది నమ్మలేని నిజం. ఈయన జపించే మంత్రాలు మొత్తం సంస్కృత భాషలోనే ఉంటుంది. అయినా గాని స్పష్టంగా పలుకుతూ, మంత్రాన్ని ఉచ్చరిస్తూ మంత్రం వేసిన వెంటనే పిల్లలకు జ్వరం గానీ మానసిక రుగ్మతలు దూరం అవుతాయి.

ప్రభాకర్ రాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాశాఖ అధికారిగా ఉప విద్యాశాఖాధికారిగా, అంకిత భావంతో సేవలందించి, విద్యాశాఖలో తన ఉనికిని చాటిన చిత్తూరు జిల్లా, మరియు తిరుపతి జిల్లాల పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు పదవీ విరమణ చేయు సందర్భముగా పుత్తూరు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు బాల సుబ్రహ్మణ్యం మరియు గంగాధర్ నెల్లూరు ఎంఈఓ శ్రీ ఆంజనేయులు శెట్టి, నింద్ర ఎంఈఓ వసుమతి దేవి, సత్యవేడు ఎంఈఓ రవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపాలెం ప్రధానోపాధ్యా యులు కుమార్ వేలు, కళ్యాణపురం ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు, గేట్ పుత్తూరు ప్రధానోపాధ్యాయులు వేములు, కత్తిరి పల్లి ప్రధానోపా ధ్యాయులు చెంగల రాజు, సత్యవేడు గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ హెచ్ ఎం భారతి సెక్రటరీ బాబు, గిరి ఆఫీస్ స్టాఫ్, ఉపాధ్యాయులు అందరూ ఘనంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పుత్తూరు నందు ఘనంగా సన్మానించడమైనది. డివైఈఓ ప్రభాకర్ రాజు అందరికీ ధన్యవాదములు తెలియజేయడమైనది.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

వావిలి తోట-వెంకటాపురం-సీఎం కండిగ మార్గంలో నూతనముగా నిర్మిస్తున్న బిటిరోడ్డు తనిఖీ
రోడ్డు నాణ్యత విషయంలో ఎటువంటి రాజా పడొద్దు -అధికారులకు ఎమ్మెల్యే సూచన

విశాలాంధ్ర-పూతల పట్టు: పూతలపట్టు నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కె మురళి మోహన్ గారు పరిశీలించారు మంగళవారం సాయంత్రం పూతలగుట్ట మండల అభివృద్ధిలోని వావిలి తోట, వెంకటాపురం, వయా సీఎం కండిగ మార్గంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను తనిఖీ చేశారు దాదాపు మూడు కిలోమీటర్ల పొడవుతో 165 లక్షల అంచనా వ్యాయామతో ఈ రోడ్డును నూతనముగా నిర్మిస్తున్నారు రోడ్డు నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకూడదు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ఈ రోడ్డును ఒక నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది పనుల నాణ్యత విషయములో ఏమాత్రం రాజీ పడకూడదని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలని ఆయన స్పష్టం చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి చిత్తూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ ఈఈ సూర్య ప్రసాద్ రెడ్డి డి ఈ మాధవరావు తదితరులు వున్నారు.

ఉద్యోగస్తులు పెన్షనను మోసగించిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ-చిత్తూరు: ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపిందని రాష్ట్ర ఉద్యోగ పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం చిత్తూరు వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ విజయానందరెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగులకు అండగా ఉంటాం, స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తాం అని వాగ్దానాలిచ్చి ఇప్పుడు ఆ హామీని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కుతొందన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖు జీతాలు ఇస్తామని ప్రగల్భాలు పలికి కేవలం ఒక్క నెల మాత్రమే అమలు చేసినట్టు చెప్పారు. చిన్న చిన్న ఉద్యోగులకైతే నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో రెండేళ్ల కరోనా మహమ్మారి వల్ల రాష్ట్ర రెవిన్యూ తగ్గి ఉద్యోగులకు జీతం ఆలస్యమైంది వాస్తవమని, కానీ నాటి ప్రభుత్వం ఏ ఒక్క ప్రభుత్వ పథకం ఆపింది లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామ సచివాలయ ఉద్యోగులను కుదిస్తూ, మరో పక్క వాలంటీర్ వ్యవస్థను నాశనం చేసి వాళ్లను రోడ్డు మీద పడేశారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ వద్ద కూడా అపద్దం చెప్పించిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదే అన్నారు, ఎక్కడ ఇచ్చారని అడిగితే భవిష్యత్తులో ఇస్తామని బుకాయిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా ఉద్యోగస్తుల మీద రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేయటమేకాకుండా వారికి పార్టీ ముద్ర వేసి పోస్టింగ్ లు ఇవ్వకుండా, జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపించారు. నిజాయితీ గల ఉద్యోగులు నిఖార్సుగా ఉద్యోగం చేస్తే వారిని కూడా వేధిచడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో విజయ సింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పెనువేలు సింహా, రెడ్డప్ప, రాజారెడ్డి, పెరుమాళ్ రెడ్డి, మొగిలయ్య, దండపాణి, రాజరత్నం రెడ్డి, జ్ఞానజగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ పై వాహనము బోల్తా

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలం ఎం బండపల్లి సమీపములో శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద గల ఫ్లై ఓవర్ పైన టీచర్ వాహనం బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఫ్లైఓవర్ పైన పాకాల నుండి చిత్తూరు వైపు వెళుతున్న ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన వాహనం టైర్ బ్లాస్ట్ కావడంతో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. వాహనంలో ఒక గల ఎవరికీ ఎటువంటి గాయాలు కూడా కాకపోవడంతో స్థానికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

న్యాయవాది బాబ్జి ఓదార్చిన నేదురుపల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ 17వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాది చిన్నంబేటీ సాయి ప్రసాద్ (బాబ్జి) కుమారుడు చిన్నంబెటి రవితేజ ఇటీవల మృతి చెందారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి బాబ్జి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వెంకటగిరి నియోజవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్, వారి వెంట వెంకటగిరి నియోజకవర్గ మండలాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జాతరలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని పత్తికొండ గ్రామంలో జరిగిన తిరుపతి గంగమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నాడు.అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చు కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొత్త ఎమ్మార్వోగా ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల రెవెన్యూ శాఖ మండల రెవెన్యూ ఆఫీసర్ గా ప్రసన్నకుమార్ బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో శాంతిపురం మండలంలో విధులు నిర్వహించారు. మండ లానికి సుపరిచితుడు అయిన వీరు మండలంలోని రెవెన్యూ సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా చేయగలరని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.గతంలో ఎమ్మార్వోగా ఉన్నటువంటి మాధవ రాజుని కార్యాలయం రెవిన్యూ సిబ్బంది శాలువా పూలమాలవేసి వీడ్కోలు పలికారు మాధవ రాజు గంగవరం మండలం ఎమ్మార్వోగా విధులలో చేరడం జరిగింది.

కార్యకర్తలతో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర-వెంకటగిరి: ప్రజల పక్షాన పోరాడుతూ వారి అభిమానాన్ని పొందుదాం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. వైఎస్ఆర్ సీపీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి పక్షాన పోరాడి మళ్లీ ప్రజాభిమానాన్ని పొందుదామని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులతో ఆయన భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని అండగా ఉంటానని భరోసా కల్పించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర-పూతల పట్టు: పూతలపట్టు మండలములో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక దుత్తలూరు బంగారుపాలెం కుప్పం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని వెంగనపల్లి, జెట్టిపల్లి, నుచ్చుపల్లి, పుంఢి, చిన్న బండపల్లి, పెద్ద బండపల్లి, గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగినది .త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ ఆత్మ పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువుగారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల గురించి వివరించి వారి జీవితములో జ్ఞాన మార్గమును అనుసరించవలసినదిగా కోరడం జరిగింది. భగవద్గీతలోని పురుషోత్తం ప్రాప్తియోగ అధ్యాయంలో 16, 17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారమని త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కుల మతాలను రూపుమాపడానికి ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి సర్వ మతాలకు దేవుడు ఒక్కడే అని ప్రజలలో దైవభక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి దత్తలూరు, అధ్యక్షుడు బంగారుపాలెం, కుప్పం, కమిటీ సభ్యులు ప్రసాద్, జి.సుధాకర్ మాధవరెడ్డి జి.పెంచల రత్నం, ఎం.నాగమ్మ, వై మహేందర్, డి.రమణారెడ్డి, కే.వెంకటమ్మ, సుబ్బమ్మ, జి.మల్లేశ్వరి, పి.పూర్ణిమ, రత్తమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష జరిగింది. గూడూరు పట్టణంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ఎస్.కె.ఆర్, ప్రభుత్వ పాలిటెక్నిక్,డి. ఆర్. డబ్ల్యూ కలశాలతో పాటు జడ్పీ బాలుర పాఠశాల, జడ్పీ బాలికల పాఠశాల కేంద్రాల్లో పరీక్ష జరిగింది. ఐదు కేంద్రాల్లో 1221 మంది విద్యార్థులకు గాను 1037 మంది విద్యార్థులు హాజరైనారు. అందులో బాలురు -652, బాలికలు 385మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవికృష్ణ తెలిపారు.

అంబేద్కర్ సర్కిల్లో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న అంబేద్కర్ సర్కిల్లో అత్యధిక మంది ప్రయాణికులు మదనపల్లెకు వెళ్లడానికి అక్కడ నిలబడడం జరుగుతుందని కానీ ఎండ తీవ్రత ఉండటం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారు సౌకర్యంగా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పట్టణ పరిధిలోని ప్రజాసంఘాల నాయకులు బుధవారం ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉన్నదని ఏర్పాటు చేస్తే ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి వెంటనే బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు అశోక్ నరసింహులు వెంకటరమణారెడ్డి రాజా చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోయకొండ గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పుంగనూరు: మండల పరిధిలోని ఆరెడుగుంట పంచాయతీ పరిధిలోని జౌ కొత్తూరు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహోత్సవ వేడుకలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అర్జున్ తపస్సు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని అమ్మపల్లిలో బుధవారం శ్రీ ద్రౌపది సమేతంగా ధర్మరాజుల వారి దేవాలయంలో అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం అర్జునుని తపస్సు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అర్జున్ తినిపించడానికి రాచపాళ్యం పొన్నగల్లు, కేపీ అగ్రహారం, అమ్మపల్లి, కృష్ణపురం, ఎ.ఎం.ఆర్ కండిగా గ్రామస్థులు తిలకించారు. మధ్యాహ్నం మహాభారతం హరికథ కాలక్షేపం రోజు మధ్యాహ్నం ప్రారంభం అవుతుందన్నారు. రాత్రి నాటకం ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

నూతన విద్యావిధాన అమలులో అధ్యాపకులదే కీలకపాత్ర

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలోని విద్యా రంగ అభివృద్ధికి నూతన జాతీయ విద్యా విధానం కీలకమని, దీని అమలులో అధ్యాపకుల పాత్ర ఎంతో ప్రాధాన్యమైందని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ అన్నారు. తిరుపతిలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు.విద్యార్థులకు నైపుణ్యాలు, పరిశోధన, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నెఫ్ దోహదపడుతుందని చెప్పారు. జూలై 26, 27 తేదీల్లో చెన్నైలో 'విద్యా రంగంలో సవాళ్లు' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

10 లక్షల రూపాయల నిధులతో పార్కు అభివృద్ధి

ప్రకాశం మునిసిపల్ పార్క్ వాకర్స్ మాసోత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ఎన్నికలకు ముందు ప్రచారంలో తాను ముందుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్‌తో కలిసి నడుస్తూ ప్రచారాన్ని మొదలు పెట్టానని, ఇది ఎప్పటికి తాను మరిచిపోలేనని, ఇక్కడ వాకర్స్ కావలసిన సదుపాయాలను కల్పించడం 10 లక్షల రూపాయల నిధులతో పనులు చేపడతామని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు వెల్లడించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతినిత్యం నడక తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజులుగా ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ తరపున వాకర్స్ సభ్యులకు వేసవితాపం దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ అంబలి వితరణ కార్యక్రమాలు. నెలరోజుల నుంచి దాతల సహాయంతో వాకర్స్ అసోసియేషన్ నాయకులు వితరణ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణి వితరణ నెలరోజులు పూర్తిచేసుకుని బుధవారం ముగింపు చేస్తున్న సందర్భంగా అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ నాయకులు వాకర్స్ ఆరోగ్య శ్రేయస్సు కొరకు మెడికల్ క్యాంపులు, ఉచిత రక్తపరీక్షలు లే కాకుండా వేసవితాపాన్ని వాకర్స్ కు మజ్జిగ, అంబలి నెలరోజులుగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతేకాక పార్క్ అభివృద్ధి కొరకు ప్రభుత్వనిధులతో పనులు చేపడతామన్నారు. బెల్లంకొండ సురేష్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారందరికీ కూడ అభినందనలు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి గురునాథం, ఉపకార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షులు జగన్నాధం, దాసు, మునిరత్నం, బలరామిరెడ్డి, సుబ్బయ్య, రాజేశ్వరి, వెంకటరామిశెట్టి, మాయావి దినపత్రిక ఎడిటర్ కోలా లక్ష్మీపతి, మధు, భక్తవత్సలం, వెంకటముని, బుజ్జి, చిన్ని, ఎర్రమరెడ్డి, శంకరయ్య తదితర సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలను

గృహ నిర్బంధం చేయడం బాధాకరం

-తలపా దామోదరంరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డిని గృహనిర్బంధం చేయడం ప్రతిపక్షాలు గొంతు నొక్కడ మేనని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్దండరాయుని పాలెంలో షర్మిల రెడ్డి పర్యటించాలని నిర్ణయించారన్నారు. ఈ క్రమంలోనే ఆమె నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించా రన్నారు. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దండరాయుని పాలెం వద్ద శంకుస్థాపన చేశారని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల రెడ్డి నిర్ణయించగా.. అందుకు పోలీసులు ఆంక్షలు విధించారన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామిక దేశంలో మంచివి కాదన్నారు. అమరావతి రాజధానిలో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీ వారిని గృహనిర్బంధం చేసి ప్రజలను అయోమ యంలోకి ప్రభుత్వాలు నెట్టివేస్తున్నాయన్నారు. ఇకనైనా ఇటువంటి చర్యలు ఆపాలని తలపా దామోదరం రెడ్డి డిమాండు చేశారు.

మేడేను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం జరిగే మేడేను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకుల జాకీర్ కోరారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లా డుతూ ఉదయం 9గంటలకు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణచేసి అనంతరం 300 మంది కార్మికులతో ర్యాలీగా ఆర్టీసీ బస్టాండు కూడలికి చేరుకని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేసేవరకు పోరాడుతామని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు శోభ, స్వరాజ్యలక్ష్మి, కల్పన, స్వర్ణ, జహీరాబేగం,శాంతకుమారి,వసంత పాల్గొన్నారు.

కార్యకర్త యోగ క్షేమాలు తెలుసుకున్న నేదురుమిల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ 25వార్డు కౌన్సిలర్ పల్లమాల సుభావలి, పల్లమాల సురేష్ వైఎస్ఆర్సిపి నాయుకులు వారి కుమారుడు పల్లమాల చతుర్య క్రాంతి అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న చతుర్య క్రాంతిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి యొక్క ఆరోగ్య స్థితిగతుల గురించి వారి తల్లిదండ్రులు అడిగి తెలుసుకొన్నా.. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంట మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా ముగిసిన గంగజాతర

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కెవిబి పేట పంచాయతీ రాజుల కండిగా గ్రామంలో బుధవారం అంగరక వైభవంగా ముగిసింది. గ్రామ యువకులు మహాబం మీద సాధువుల దశాదరణ ప్రత్యేక ఆకర్షణగా నిల్చందన్నారు. నడిరోడ్డుపై గంగమ్మకు గ్రామస్తుల ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీసుకున్నారు. ముందు రోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీసుకున్నారు. గ్రామ పెద్దలు సుబ్రమణ్యం మోహన్ పెద్ద రఘు చిన్న గంగయ్య పొన్నూరు స్వామి వర్షం వ్యక్తం చేశారు. జయ రాజు సుధాకర్ జనార్ధన్ జగన్నాథం కిషోర్ దేవేంద్రన్ గురు నాథం గంగాధరం శరవణ గోపి, ఈ వేషధారణలో అల్లరించారు. నేల తలల నడుమ గంగమ్మ చెరువులో కలిపి వేశారు. ఈ గ్రామం అంతా విద్యుత్ కాంతులతో నిండిపోయింది.

డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేనికి సన్మానం

విశాలాంధ్ర-చంద్రగిరి: డిసిఎంఎస్ చైర్మన్ తెదేపా మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు పేరును అధిష్టానం ప్రకటించిన సమాచారం తెలుసుకున్న ఆ సొసైటీ మేనేజర్ శ్రీధర్ నాయుడు తమ సిబ్బందితో చంద్రగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లినేనిని సన్మానించారు. దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనకు కేటాయించిన ఈ పదవికి న్యాయం చేస్తూ ప్రభుత్వ పరంగా అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ పార్టీలకతీతంగా అందు బాటులో ఉండి పథకాలు అందచేస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ రుణాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాను రైతు కుటుంబం నుండి వచ్చానని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని డిసిఎంఎస్ శాఖల అధికారులును సమన్వయం చేసుకుంటూ రైతుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ సిబ్బంది రైతులను దృష్టిలో పెట్టుకొని సహాయసహకారాలు అందించాలని కోరారు. శాసనసభ్యులు పులివర్తి నాని చొరవతో సొసైటీ కి ప్రభుత్వం నుంచి అధిక నిధులు అందేలా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు ను పలువురు టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి

- తాగు నీటి సమస్య పరిష్కారానికి నిధుల కొరత లేదు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు గానే ప్రణాళికలు రూపొందించుకుని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓ లను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈలు, ఏఈలతో తాగు నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యల పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండల స్థాయిలో సురక్షిత తాగునీటిని సరఫరా చేసే బాధ్యత ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీల దని, వీటి పర్యవేక్షణ బాధ్యత ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులదన్నారు. వాటర్ ట్యాంక్ లను మాసానికి ఒకసారి శుభ్రం చేస్తున్నదీ లేనిది ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పర్యవేక్షణ చేయడం, బయోలాజికల్ టెస్టింగ్ చేసి సురక్షిత నీటిని అందజేసే విషయంలో రెండు శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేసినట్లు జియో ట్యాగింగ్ తో ఫోటోలు తీసి అందుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ పక్కా గా ఉండాలన్నారు. వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయని పంచాయతీ సెక్రెటరీ లకు నోటీస్ లను ఇవ్వాలన్నారు. ఎంపిడిఓ లు ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో పంచాయతీల వారీగా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో పర్యటించి సురక్షిత మంచి నీరు ప్రజలకు అందుతున్నదీ లేనిది పరిశీలించాలన్నారు. వేసవిలో తాగునీటి కొరకు ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో అవసరమైన చోట బోర్ల డీపెనింగ్, ట్రాన్స్పోర్టేషన్ ప్రతిపాదనలను పంపే విషయంలో పూర్తిగా విచారించిన అనంతరం ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు. ఎంపిడిఓ లు వైద్య శాఖ అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించడం ద్వారా నీరు కలుషితం కావడం ద్వారా వ్యాప్తి చెందుతున్న వ్యాధుల విషయం తెలుస్తుందని, అందుకు అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ దిశగా పని చేయాలన్నారు. తాగునీటి పరిష్కారానికి నిధుల కొరత లేదని, పంచాయతీ నిధుల నుండి, జిల్లా పరిషత్ నుండి నిధులను కూడా కేటాయించడం జరుగుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమస్య నివారణ పై దృష్టి పెట్టాలన్నారు. కొత్త బోర్లు వేసిన చోట పైప్ లైన్, పంపు సెట్, మోటర్, విద్యుత్ కనెక్షన్ అన్ని ఇచ్చిన తరువాతనే ఆ పని పూర్తి అయినట్లు అవుతుందని తెలిపారు. జిల్లా లో గత 15 రోజుల వ్యవధిలో 32 ట్రాన్స్పోర్టేషన్ టై అప్ ల ద్వారా నీటి సరఫరా చేపట్టామని, 210 పంపు సెట్ లు మరమ్మత్తులు గురి కాగా వాటిని పూర్తిగా రిపేర్ చేసి వాడుకలోకి తెచ్చామని, 155 చోట్ల పైప్ లైన్ ల లీకేజి గుర్తించి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేశామని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వివరించారు. పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఋజువైతే కఠిన చర్యలు తప్పవని, ప్రజా ప్రయోజనాలకు ప్రభుత్వ నిధులను ఖర్చు చేయాలని పంచాయతీ సెక్రెటరీలు వారి బాధ్యతలను గుర్తెరిగి పని చేసేలా ఎంపిడిఓలు పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి ఉద్యమంతో సంఘాన్ని సంస్కరించిన మహనీయుడు రామానుజాచార్యులు

టీటీడీ తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి

శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: భక్తి ఉద్యమంతో సమానత్వాన్ని బోధించి సమాజాన్ని సంస్కరించిన మహనీయుడు భగవద్ రామానుజాచార్యులని టిటిడి తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ, ఆదిశేషుని అవతారమైన భగవద్ రామానుజులు శరణాగత భక్తిని విశేషంగా ప్రచారం చేశారని, శరణాగతి భక్తితో భగవంతుని కొలిస్తే దివ్యత్వం కలుగుతుందని అన్నారు. శ్రీమహావిష్ణువుకు ఆదిశేషుడు పాన్పుగా, ఆసనంగా ఉంటూ ప్రథమ సేవకుడిగా నిలిచాడని, భగవద్ రామానుజులు ఈ మార్గాన్నే అనుసరించారని వివరించారు. రామానుజార్యుల అవతార మహోత్సవాలను టీటీడీ ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం అహోబిలం మఠంకు చెందిన సీతారామన్ "శ్రీ రామానుజ వైభవం"పై ఉపన్యసించారు. ఆ తరువాత అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ సరస్వతి ప్రసాద్ బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి రాజగోపాల రావు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పురుషోత్తం, పురప్రజలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఖాదీ కార్పొరేషన్ ఛైర్మన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం రాష్ట్ర ఖాదీ కార్పొరేషన్ ఛైర్మన్ కేకే చౌదరి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి టీడీపీ నేతలు బాలాజీరెడ్డి, సుబ్బయ్య, ఖద్దర్ ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు, అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీ పోలేరమ్మ జాతర ఘనంగా జరగాలి

విశాలాంధ్ర-నాయుడు పేట: నాయుడుపేట పట్టణంలో మే నెల 6, 7 తేదీల్లో జరుగునున్న నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతరను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన జాతర మహోత్సవ సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన పక్షుల పండగ, నాయుడుపేట ఏటి పండుగ, ఉరుసు కార్యక్రమాలను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, ఆర్డీవో కిరణ్మయి, తహసిల్దార్ ఎం రాజేంద్ర, డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట పట్టణ సీఐ బాబీ, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, పోలేరమ్మ జాతర కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, జాతర కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సింహాచలం అప్పన్నకు టీటీడీ ఛైర్మన్ పట్టువస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి(అప్పన్న) టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు.టీటీడీ 1996వ సంవత్సరం నుంచి టీటీడీ తరుపున శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయతృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరఫున టీటీడీ ఛైర్మన్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జ్ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రాయితీ

అర్హులైన మైనారిటీలు/ క్రిస్టియన్‌లు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 2025-26 ఆర్థిక సంవత్సరములో స్వయం ఉపాధి పథకములు స్థాపనకు సబ్సిడీ (రాయితీతో) కూడిన బ్యాంకు ఋణముల మంజూరు కొరకు అర్హులైనటువంటి మైనారిటీలు/ క్రిస్టియన్ మైనారిటీల నుండి apobmms.apcfss.in అను ప్రభుత్వ వెబ్సైట్ నుండి ఆన్లైన్ లోదరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి జిల్లా మైనారిటీ ఆర్థిక సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు హరినాథరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సంబంధించి ముస్లిం మైనారిటీలకు 625 యూనిట్లు 9.62 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీలకు 5 యూనిట్లు 0.0950 కోట్ల లక్ష్యమును ఇవ్వడం జరిగినదని, జనాభా ప్రాతిపదికన జిల్లాలోని అన్ని మండలములకు, మునిసిపాలిటీలకు ఆయా ప్రాంత బ్యాంకు బ్రాంచిలకు లక్ష్యములను నిర్దేశించినట్లు తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నిర్దేశించబడిన బ్యాంకు పరిధిలో నివాసం, తిరుపతి జిల్లాలో నివసిస్తూ, లబ్దిదారుల వయస్సు 21 సం. ల నుండి 55 సం.లు లోపు ఉండాలి. మైనారిటీ అభ్యర్థులు తహసీల్దార్ వారి నుండి పొందిన కుల ధృవీకరణ పత్రం బిసి-ఈ, బిసి-బి, ఓసీ-ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు తాసిల్దారుచే జారీ చేయబడిన బీసీ-సీ, ఓసి-సి క్రిస్టియన్ మతమునకు చెందినట్లు ధృవీకరణ పత్రము లేదా గుర్తించబడిన చర్చిల నుండి బాప్టిజం పొందినట్లు ధృవీకరణ పత్రము కలిగి ఉండవలెనని అర్హులు మే 25 తేదీ లోపల ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొనవలసినదిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా మైనారిటీల ఆర్థిక సంస్థ, ఆ ప్రకటనలో తెలిపారు.

'ఉద్యోగ భవిష్యత్తు-నూతన రంగాలలో కోర్సులు' జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో యస్వీయూ ఉపకులపతి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి. హెచ్. అప్పారావు, బుధవారం న్యూ ఢిల్లీలో ప్రారంభమైన జాతీయ కార్యశాలలో పాల్గొన్నారు. "ఉద్యోగ భవిష్యత్తు నూతన రంగాల్లో కోర్సులు" అనే అంశంపై ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రెండు రోజులు (ఏప్రిల్ 30 మరియు మే 1) నిర్వహిస్తున్న సందర్భంగా వారు యస్వీయూ పక్షాన సమన్వయకులుగా నియమించబడ్డారు. ఈ సెషన్‌లో బెంగళూరు, లక్నో, పంజాబ్ వీర్ నర్మద్ సౌత్ గుజరాత్, షహీద్ మహేంద్ర కర్మ విశ్వవిద్యాలయాలు భాగస్వాములయ్యాయి. ఉపకులపతి తన ప్రసంగంలో: కొత్త టెక్నాలజీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ వంటి రంగాలలో కొత్త కోర్సులు తీసుకురావాలని, విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలు అందించవలసిన దిశగా పనులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. విద్య, పరిశ్రమల మధ్య అనుసంధానం పెంచి, పరిశ్రమలతో కలిసి కోర్సులు రూపొందించడం, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు చేయించటం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం పెరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ మాధ్యమాల వాడకం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్న అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రూసా కో ఆర్డినేటర్ ఆచార్య రమశ్రీ, రూసా సిఇఒ, వంశీ రాయల్ కూడా పాల్గొన్నారు. వీరు క్లస్టర్ విశ్వవిద్యాలయాల తరపున ప్రదర్శన సిద్ధం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ ప్రదర్శనకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారులు, యూజీసీ సభ్యులు, ఇతర విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మంచి స్పందన చూపించారు.